Vaartha, Hyderabad, July 30, 2010

# విద్యారంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్న విద్యార్థులు

**ప్రభాతవార్త,అబిడ్స్‌ప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థినులు,విద్యార్థులు విద్యారంగంలో దూసుకుపోతున్నట్లు రాష్ట్ర ఐటిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రత్నప్రభ పేర్కొన్నారు. గురువారం బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యభవన్‌లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)ఆద్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న వివిధ పాఠశాలల చెందిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి క్వీజ్ పోటీలు జరిగాయి.ఆరు పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి క్వీజ్ పోటిలను నిర్వహించగా అందులో ఫిట్జి పాఠశాలకు చెందిన విద్యార్థులు విజేతగా నిలిచారు.ఢీల్లిలో జరిగే జాతీయస్థాయి క్వీజ్ పోటిలకు ఎంపికయ్యారు.రెండవ స్థానంలో లిటిల్‌ఫ్లవర్ పాఠశాల రెండవ స్థానంలో నిలిచింది.వారికి ఐటిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రత్నప్రభ బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రాంతీయ అద్యక్షులు ఎంవి.రాజన్నలతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు పాల్గొన్నారు.మిగిలిన స్దానాలలో విద్యార్థులకు బహుమతులు అందచేశారు.




హైదరాబాద్ ఎడిషన్ టిసిఎస్ విజేతలకు బహుమతులు అందచేస్తున్న ఐటిశాఖ కార్యదర్శి రత్నప్రభ